సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 11 । సెప్టెంబర్ । 2022



కోలుకుంటున్న అతిసార బాధితులు 8లో

చింతపల్లి మండలంలోని కొమ్మంగి పంచాయతీ గెంజిగెడ్డలో అతిసార బారిన పడి అస్వస్థకు గురైన గిరిజనులు కోలుకుంటున్నారు.



పశు వ్యాధులపై అప్రమత్తం

పశు వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువుల్లో ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించినా తక్షణమే సిబ్బందిని సంప్రదించాలని పశుసంవర్థక శాఖ డీఏహెచ్‌వో, సహాయ సంచాలకుడు చెప్పారు. 8లో

సారా బట్టీలపై దాడులు

దేవీపట్నం మండలంలోని పలు గ్రామాల్లో సారా బట్టీలపై పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధి కారులు శనివారం దాడులు నిర్వహించారు. 8లో



న్యూస్‌రీల్

అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్టు

131 కిలోలు స్వాధీనం



పట్టుకున్న గంజాయి, నిందితులతో ఇన్‌చార్జి సీఐ అశోక్‌కుమార్, ఎస్‌ఐ, సిబ్బంది

చింతపల్లి: ఇతర రాష్ట్రాలకు గంజాయి రవాణా చేస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాను శనివారం స్థానిక పోలీసులు పట్టుకుని, వారి నుంచి 131 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌చార్జి సీఐ అశోక్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద ఎస్‌ఐ మహమ్మద్ షరీఫ్ ఆలీ, సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఢిల్లీకి చెందిన ఇద్దరు వ్యక్తులు 30 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా జీకే వీధి మండలం చెక్కలమద్ది గ్రామంలో కిముడు బుల్లిబాబును ప్రశ్నించారు. ఆయన ఇచ్చిన సమాచారం మేరకు మహారాష్ట్రకు చెందిన ముగ్గురు వ్యక్తులు, ఢిల్లీకి చెందిన మరో వ్యక్తి, దారకొండకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మరో 101 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.2,60,000 ఉంటుందని, దీనిని ఒడిశా నుంచి రవాణ చేస్తున్నారని సీఐ అశోక్ కుమార్ తెలిపారు. మొత్తం ఏడుగురిని అరెస్టు చేసి, నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు ఆయన చెప్పారు.

వర్షాలు కురుస్తున్నా ఆగని రంగురాళ్ల తవ్వకాలు


సిగినాపల్లి క్వారీలో పొంచి ఉన్న ప్రమాదం



ప్రమాద భరితంగా ఉన్న సిగినాపల్లి క్వారీ సొరంగం

గూడెంకొత్తవీధి: భారీగా వర్షాలు కురుస్తున్నా మండలంలోని సిగినాపల్లి క్వారీలో రంగురాళ్ల తవ్వకాలు ఆగడం లేదు. పెద్ద పెద్ద సొరంగాలు తవ్వి రాళ్లు సేకరిస్తున్నారు. వర్షాల కారణంగా సొరంగాల్లో మట్టి పెళ్లలు విరిగిపడే ప్రమాదం ఉంది. గతంలో ఈ క్వారీలోనే మట్టి పెళ్లలు విరిగిపడి నలుగురు గిరిజనులు మృతి చెందారు. తవ్వకాలను నిరోధించేందుకు, ప్రధాన సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఎత్తైన కొండపై క్వారీ ఉండడంతో అధికారులు దాడులు చేసిన సమయంలో తవ్వకందారులు సులభంగా తప్పించుకుంటున్నారు. వ్యాపారులు ప్రతి రోజూ వేకువజామున ఆ ప్రాంతంలో సంచరిస్తూ రంగురాళ్లు కొనుగోలు చేస్తున్నారు. రంగురాళ్ల తవ్వకాలపై ప్రత్యేక నిఘా పెడుతున్నామని సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. తవ్వకాలను ప్రోత్సహిస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

సూరంపాలెం రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు



గేటు ఎత్తి వరద నీటిని దిగువకు వదిలిపెట్టిన దృశ్యం

గంగవరం: భారీ వర్షాల కారణంగా మండలంలోని సూరంపాలెం రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. శనివారం ఒక గేటును 15 సెంటీమీటర్లు పైకి ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని బుదరకాలువలోకి విడిచిపెట్టారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సూరంపాలెం రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

అడవి తల్లికి అండగా..

ఎత్తైన కొండలు.. దట్టమైన అటవీ ప్రాంతంలో మారుమూలన ఉండే గ్రామాలకు సరైన రహదారి సౌకరం ఉండదు. దీంతో గిరిజనుల సాధారణ జీవనం సైతం దుర్భరమే. అదే గర్భం దాల్చిన మహిళల పరిస్థితి మరీ దారుణం. పౌష్టికాహార లోపం.. రక్తహీనత.. వంటి కారణాలతో ఇళ్ల వద్దే ప్రసవిస్తున్న ఎందరో గర్భిణులు ప్రతిఏటా మృత్యువాత పడుతున్నారు. గర్భిణులకు సుఖప్రసవం చేసేందుకు, మాతాశిశు మరణాల నివారణకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన గర్భిణుల వసతి గృహాలు, ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు సత్ఫలితాలిస్తున్నాయి.



చింతపల్లి వసతి గృహంలో చికిత్స పొందుతున్న గర్భిణులు



అరకులోయలోని గర్భిణుల వసతిగృహం

- ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- సత్ఫలితాలిస్తున్న గర్భిణుల వసతి గృహాలు, ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు

పాడేరు రూరల్ : గిరిజన గ్రామాల్లో మాతాశిశు మరణాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన గర్భిణుల వసతి గృహాలు, ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు ఏజెన్సీలో గర్భిణులు, బాలింతలకు వరంగా మారాయి. గతంలో ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో సదుపాయాలు లేకపోవడం, సిబ్బంది లేమితో గిరిజన గ్రామాల్లో ఇంటివద్దే కాన్పులు అధికంగా జరిగేవి. సుఖ ప్రసవం కాక, సకాలంలో ఆస్పత్రికి వెళ్లలేక, అనేక మంది గర్భిణులు ప్రసవ సమయంలో మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. కొంత మందికి సుఖ ప్రసవం అయినప్పటికీ తీవ్ర రక్త స్రావం కావడం, శిశువులు తక్కువ బరువు, ఇతర అనారోగ్య సమస్యలతో పుట్టడం కారణంగా మాతాశిశు మరణాలు సంభవించేవి. వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల వైద్యానికి పెద్ద పీట వేసింది. దీనిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో మాతాశిశు మరణాల నివారణే లక్ష్యంగా పలు చర్యలు చేపడుతోంది. ఇందుకోసం తొలుత పాడేరు ఐటీడీఏ పరిధిలోని అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో ప్రయోగాత్మకంగా గర్భిణుల వసతి గృహాన్ని 2019లో ప్రారంభించారు. ఈ కేంద్రంలో పలువురు గర్భిణులు ప్రసవానికి 15రోజుల ముందే చేరి మెరుగైన ఆహారం, వైద్యం పొంది సుఖ ప్రసవాలు పొందారు. సత్ఫలితాలు రావడంతో చింతపల్లిలో కూడా వసతిగృహాన్ని ప్రారంభించారు. గర్భిణుల వసతిగృహాలతో పాటు ప్రసూతి నిరీక్షణ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా పాడేరు, అరకు-1, అరకు-2, హుకుంపేట, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, చింతపల్లిల్లో ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయగా, పాడేరు ఐటీడీఏ ద్వారా ప్రత్యేకంగా జి.మాడుగుల, గెమ్మెలి, అనంతగిరి, రాజేంద్రపాలెం, పెదబయలు, పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరో ఆరు ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జి.కె.వీధి, దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసూతి నిరీక్షణ కేంద్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి. లోతుగెడ్డ, యు.చీడిపాలెం, గోమంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రసూతి నిరీక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ఏడాది జూలై వరకు సుమారు 983 మంది గర్భిణులను ప్రసూతి నిరీక్షణ కేంద్రాల్లో అడ్మిట్ చేయగా సుమారు 812 మంది సుఖప్రసవం అయ్యారు. మరో 186 మంది గర్భిణులను అత్యవసరంగా జిల్లా ఆస్పత్రికి తరలించి సుఖ ప్రసవాలు చేశారు.

ఆస్పత్రులలో సుఖ ప్రసవమైన తల్లులకు మొదటి కాన్పులో నాలుగు విడతల్లో రూ.6వేల పారితోషికాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు. మాతాశిశు మరణాల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా 2019 నుంచి ఇప్పటి వరకు మరణాల శాతం క్రమేపి తగ్గుతూ వస్తోంది. మరో వైపు ఏజెన్సీ వ్యాప్తంగా గర్భిణులను గుర్తించి, ఈ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

కేజీబీవీ విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు రూరల్: మండలంలోని లగిశపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శుక్రవారం ఐటీడీఏలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తాను ఉన్నానని, విషయం తెలిసిన వెంటనే డీఈవో, ఏటీడబ్ల్యూవోలను కేజీబీవీకి పంపానని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డిని విచారణ అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు. వారంలోగా సమగ్ర సమాచారం అందజేయాలని డీఈవోను కలెక్టర్ ఆదేశించారు. ఈ వ్యవహారంలో కేజీబీవీ సిబ్బంది ప్రోటోకాల్‌ను అన్ని రకాలుగా ఉల్లంఘించారన్నారు. సమగ్ర విచారణ అనంతరం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సమగ్ర నివేదిక ఇవ్వండి

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు సీతారాం ఆదేశాలు

పాడేరు రూరల్: కేజీబీవీలో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థినులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ గొండు సీతారాం జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా, లేదా, పాఠశాలలో కనీస వసతులు ఉన్నాయా, లేదా, తాగునీటి సమస్య తదితర అంశాలపై విచారణ జరిపి సమాచారం అందించాలని సూచించారు.

కోరి ఆర్గానిక్స్ పరిశ్రమలో ప్రమాదం



కోరి ఆర్గానిక్స్ ప్రధాన ముఖద్వారం



గ్లాస్ పగలడంతో పరిశ్రమను కమ్ముకున్న వాయువులు

పరవాడ (పెందుర్తి) : అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో కోరి ఆర్గానిక్స్ యూనిట్ (2) పరిశ్రమలో శనివారం మధ్యాహ్నం రియాక్టర్ వద్ద పేలుడు సంభవించింది. ఈ పేలుడు ప్రమాదంలో కార్మికులు ఎవరూ గాయపడలేదు. ప్రమాదం కారణంగా బ్లాక్‌లోని కిటికీ అద్దాలు, డోర్లు పగిలిపోయి బ్లాక్ అంతా నల్లగా మారిపోయింది. పరిశ్రమలో రెండో అంతస్తులో ప్రొడక్షన్ బ్లాక్ 2లో రియాక్టర్ అధిక ఒత్తిడికి గురై కండెన్సర్ గ్లాస్ పేలిపోయింది. గ్లాస్ పేలిపోవడంతో రియాక్టర్ లోపలి నుంచి ప్రెజర్‌తో వాయువులు విడుదలై పరిశ్రమను కమ్ముకున్నాయి. ఆ సమయంలో కార్మికులు రియాక్టర్ వద్ద లేకపోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే పరిశ్రమలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు పరుగులు తీశారు. రియాక్టరు నుంచి విడుదలైన వాయువులతో కార్మికులు, ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరయ్యారు. రియాక్టర్ నుంచి వాయవులు రెండు గంటల వరకు విడుదల వుతూనే ఉన్నాయి. ప్రమాదాన్ని గుర్తించిన రాంకీ అగ్నిమాపక సిబ్బంది, సేఫ్టీ వ్యాను సిబ్బంది ప్రమాద స్థలికి చేరుకొని వాయువులను అరికట్టడానికి శ్రమించారు. వాయువులు విడుదలైన నేపథ్యంలో యాజమాన్యం ఏ ఒక్కరిని పరిశ్రమలోపలికి అనుమతించలేదు. ఘటన స్థలాన్ని సీఐ పి.ఈశ్వరరావు, ఆర్‌ఐ రామారావు, వీఆర్వో భుజంగరావు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొన్నారు. ఈ ప్రమా దంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడం వలన ఊపిరి పీల్చుకొన్నామని యాజమాన్య ప్రతినిధి నర్సిరెడ్డి తెలిపారు.

ముంచెత్తిన వర్షాలు

- జిల్లా వ్యాప్తంగా 762.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- జనజీవనానికి అంతరాయం

సాక్షి, పాడేరు: జిల్లాలో మూడు రోజుల నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా 762.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. రెవెన్యూ యంత్రాంగాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ అప్రమత్తం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. విలీన మండలాలు కూనవరం, ఎటపాక, వీఆర్‌పురం, చింతూరుల్లో కూడా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఆయా మండలాల తహసీల్దారులు ప్రజలను అప్రమత్తం చేశారు. పలు గ్రామాల్లో పంటపొలాల్లోకి నీరు చేరింది.

వర్షాలతో పాటు దట్టంగా పొగమంచు కురుస్తుండడంతో పాడేరు, లంబసింగి, అనంతగిరి, కొక్కిరాపల్లి, దారకొండ, మోతుగూడెం, మారేడుమిల్లి, కొయ్యూరు ఘాట్ రోడ్డులో ప్రయాణించే వాహన చోదకులు ఇబ్బందులుపడుతున్నారు. కొండవాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గెడ్డలు, వాగులను గిరిజనులు దాటకుండా ఆయా సచివాలయాల పరిధిలోని వలంటీర్లు అప్రమత్తం చేస్తున్నారు.

జిల్లాలో వర్షపాతం వివరాలు

వీఆర్‌పురంలో 93.4 మిల్లీమీటర్లు, మారేడుమిల్లిలో 85, కూనవరంలో 82.2, అనంతగిరిలో 74.6, ఎటపాకలో 74.6, గంగవరంలో 40.6, రంపచోడవరంలో 36.4, హుకుంపేటలో 32.8, డుంబ్రిగుడలో 30.6, గూడెంకొత్తవీధిలో 28.6, అరకులోయలో 24.2, వై.రామవరంలో 21.4, చింతపల్లిలో 20.6, జి.మాడుగులలో 19.2, పాడేరులో 17.4, అడ్డతీగలలో 16.8, పెదబయలులో 15.6, దేవీపట్నంలో 14.4, ముంచంగిపుట్టులో 12.2, రాజవొమ్మంగిలో 8.6, చింతూరులో 7.2, కొయ్యూరులో 6.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



సీలేరులో కురుస్తున్న వర్షం

కేంద్ర మంత్రి భారతీ పవార్‌తో జిల్లా ప్రజాప్రతినిధుల భేటీ



కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి భారతి పవార్‌ను కలిసిన ప్రజా ప్రతినిధులు

పాడేరు రూరల్ : కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి భారతీ పవార్‌ను జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖజిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. సమస్యలతో కూడిన వివరాలతో ఢిల్లీలో తనను కలవాల్సిందిగా ఆమె ప్రజా ప్రతినిధులకు సూచించారు.

ఉధృతంగా గెడ్డలు



డుంబ్రిగుడ మండలంలో పొంగిప్రవహిస్తున్న లోగేలి గెడ్డలోంచి ప్రయాణిస్తున్న వాహన చోదకుడు



చింతూరు మండలంలో జల్లివారిగూడెం వాగులో బోల్తాపడిన ట్రాక్టర్



ముంచంగిపుట్టు మండలంలో ఉధృతం ప్రవహిస్తున్న కర్లపోదర్ గెడ్డలోంచి మేకలను,ఆవులను దాటిస్తున్న కాపరులు

చింతూరు: భారీవర్షాల కారణంగా జిల్లాలో పలు వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. చింతూరు మండలంలో తిమ్మిరిగూడెం, ఏజీకొడేరు నడుమ జల్లివారిగూడెం వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరదనీరు చింతూరు, వీఆర్‌పురం ప్రధాన రహదారి పైనుంచి ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సోకిలేరు వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న జల్లివారిగూడెం వాగు దాటేందుకు శుక్రవారం రాత్రి ప్రయత్నించిన ట్రాక్టర్ నీటి ఉధృతికి వాగులోకి బోల్తాపడగా డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. వాగులోకి పడిపోయిన ట్రాక్టర్‌ను శనివారం బయటకు తీశారు.

రాజవొమ్మంగి: మండలంలోని పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. లబ్బర్తి నెల్లిమెట్ల వద్ద గల చిన్నేరును గిరిజనులు దాటకుండా పోలీసులు పహారా ఉన్నారు. తంటికొండ గ్రామం వద్ద చింత చెట్టు ప్రధానరహదారిపై వాలుగా కూలిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

మారేడుమిల్లి: మండంలోని బొర్లంక సమీపంలోని పెళ్లిరేవు కొండవాగు రహదారిపై నుంచి ప్రవహిస్తోంది. శనివారం వారంతపు సంతకు వచ్చిన పలు వాహనాలు నిలిచిపోయాయి. గుర్తేడు నుంచి గోకవరం వెళ్లే ఆర్టీసీ బస్సు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సున్నంపాడు పంచాయతీ పరిధిలోని నూరుపూడి గ్రామానికి వెళ్లే మార్గంలో కొండ వాగు పొంగిపొర్లుతోంది.

డుంబ్రిగుడ: మండలంలోని చాపరాయి,సంపంగి గెడ్డ,లోగేలి,కోసంగి గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బ్రిడ్జి పైనుంచి సంపంగి గెడ్డ నీరు ప్రవహిస్తుండడంతో సుమారు 125 గ్రామల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ కర్లపోదర్ గ్రామం చుట్టూ ఉన్న గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆవులు,మేకలు,గొర్రెలను మేతకు కొండ ప్రాంతానికి తీసుకెళ్లిన గ్రామస్తులు తిరిగి వచ్చే సమయంలో అతికష్టం మీద గెడ్డను దాటించవలసి వచ్చింది. రహదారులు బురదమయంగా మారడంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు.

పెదబయలు: మండలంలో మత్స్యగెడ్డతో పాటు గుల్లేలు పంచాయతీలో కించూరు,గిన్నెలకోట, జామిగుడ,చేదుపుట్టు గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

హుకుంపేట: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం కామయ్యపేట సమీపంలో మత్స్యగెడ్డ పొంగి ప్రవహిస్తోంది. రంగశీల పంచాయతీ ఇరుకువలస, నందివలస, బలోర,తడిగిరి,మట్టు జోరు పంచాయతీల పరిధిలో గ్రామాల్లో పొలాల్లో భారీగా వరద నీరు చేరింది.

జి.మాడుగుల: మండలంలో పోతురాజుగెడ్డ, దేవుని గెడ్డ, మత్స్యగెడ్డ, కోడిమామిడి గెడ్డ, కుంబిడిసింగి మార్గంలో గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.

కొయ్యూరు: మండలంలో కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాల్లో రోడ్లు జలమయమయ్యాయి.

సీలేరు: భారీ వర్షంతో దారాలమ్మతల్లి ఘాట్‌రోడ్డులో వాహన చోదకులు ఇబ్బందులకు గురయ్యారు. వారపుసంతకు వచ్చిన గిరిజనులు, వ్యాపారులు అవస్థలు పడ్డారు. మారుమూల ప్రాంతాల్లోని వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.

అరకులోయ రూరల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు ఇబందులు పడుతున్నారు కొత్తవలస,తోకవలస,బొండం తదితర గ్రామాల్లో వరద నీరు రోడ్లపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రంపచోడవరంలో స్కిల్ హబ్

మారేడుమిల్లి : ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల ఒకటో తేదీ నుంచి స్కిల్ హబ్ నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.రోహిణి శనివారం తెలిపారు. ఈనెల 12 నుంచి జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులో చేరవచ్చని చెప్పారు. శిక్షణ తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 81796 13081, 63015 34435 అనే ఫోన్ నంబర్లలో సంప్రదించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రోహిణి కోరారు.

GNM నర్సింగ్ అడ్మిషన్లు
జనరల్ నర్సింగ్ మరియు మిడ్‌వైఫరీ (GNM)
3 సం॥లు, అర్హత : 10+2 / ఇంటర్మీడియట్ పాస్
St. LUKE'S SCHOOL OF NURSING
Visakhapatnam
9948341497, 0891-2942899

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93469 12020 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

Automobiles

DRIVING SCHOOL

■ ప్రభుత్వ లైసెన్స్ పొందిన ఓం శ్రీ సాయిరాం లేడీస్ స్కూటర్ డ్రైవింగ్ స్కూల్ ESTD : 2000 స్త్రీలకు సంస్కారవంతమైన నమ్మకమైన శిక్షణకై సంప్ర॥ లక్ష్మీ భవాని సీనియర్ ట్రైనర్. ఫోన్ : 94409 93418, 94404 27769 [V- 5201]

Education

■ Distance / Online Degree, PG, MBA Admissions Started in Govt Univ. One sitting Inter / Degree with Pass Guarantee Also Available. Ph : 76720 08595 [V- 9652]

■ MBBS, Dental, BHMS, BAMS and Paramedical Seats Available in India And Abroad at Very Low Fees. For Details. Cont : 79972 96796 [V- 9653]

DISTANCE EDUCATION

■ A.U డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డిగ్రీ మరియు పీజీ అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ డైరెక్ట్ 10th మరియు Inter One sitting అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్ : 73862 63237, 90590 86040 [V- 1440]

■ Open 10th, ఇంటర్, BA, B.Com, B.Sc, MA, M.Com, MSc ఆంధ్రా - నాగార్జున దూరవిద్య వన్ సిట్టింగ్, లేటరల్ ఎంట్రీ ద్వారా 100%పాస్, సిద్ధార్థ అకాడమీ. NAD. ఫోన్ : 91339 89995 [V- 791231]

HOME TUTIONS

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3183]

TUTIONS

■ BE / B.Tech / Polytechnic / B.Sc, M.CA, MBA, inter, B.Com, CBSE Accounts Tuitions & Computer C, C++, Java, Python Spoken English, Hindi. Ph : 93979 55328 [V-918]

TUTIONS CENTER

■ జనని హోమ్ ట్యూషన్ కన్సల్టెన్సీ 1వ తరగతి నుండి బిటెక్ వరకు ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయి. ఎంవీపీ సెక్టార్-9లో ట్యూషన్ సెంటర్ కలదు. మరియు ట్యూటర్స్ కూడా కావలెను. ఫోన్ : 80745 25281 [V-791818]

Real Estate

■ సబ్బవరం మండలంలో క్లియర్ టైటిల్ కలిగి రోడ్డు ఉన్న భూములు అమ్మేకొనేవారు డైరెక్ట్ పార్టీలు సంప్ర : A to Z రియల్ ఎస్టేట్ – 95421 56666 [V- 3185]

FLAT FOR SALE

■ 1650 Sft East Facing G+2 1 k.m From Pendurthi 40 feet Road. Cont : 80740 10807, 63025 96971 [V-791228]

■ 1150 Sft E/F New Flats at PSR Colony to Rajivnagar Road. 920 Sft E/F new Flats at Dharmapur. Ph : 99632 76369 [V-9655]

■ 1500 Sft Flat, North Facing, 1st Flr, Car Parking, Lift etc. 10yrs Old. Nr. Sketing Park, 60 Ft Rd, Muralinagar, No Brokers Plz. Ph : 98851 28080 [V- 1435]

■ Flats For Sale : East & West Facing, MVP Colony, Vishakapatnam A.P. Call: 9059182455 [H-783227]

■ 2 B/R 1050 Sft North Facing 38 Lac Near By Kommadhi Jn.. (Sivaskhati Nagar) Raedy to Occupy. Cont : 98484 92948 [V- 770432]

■ 1162 Sft, 2 BHK, Flat at Bhoyapalem Jn.. 200 ft From NH-16 (NH-5) First Floor West Facing. Cont : 82803 26122 [V-791824]

■ Lands Open Sites, Homes Flats Under Constructionsలో వున్న Building పైన Invest చేయగలవారు. ఫోన్ : 81436 64468 [V-791810]

■ Siripuram నందు 2868 Sft East Face Sea view Luxury Flats అమ్మకమునకు కలవు. ఫోన్ : 88972 83810, 94405 48219 [V-523]

■ పెందుర్తి - సాయిరాం లే అవుట్లో వుడా 217 చ॥గ॥ N/F లో సెల్లార్ + 3 ఫ్లోర్స్ - ఫ్లోర్ వైజ్ 3 BHK - 1950 Sft ఫ్లాట్స్ అమ్మకం. & జంగాలపాలెంలో S/F కార్నర్ 200 గ॥ స్థలం అమ్మకం. ఫోన్ : 99638 53888, 98487 32785 [V-1165]

■ 2 BHK + Puja Room 900 Sft, East Facing, Car Parking, 2 yrs Old, 2nd Floor, No Lift. Cost Rs.58 Lakhs @ Madhuranagar, Shankaramatham Road, VSP. Ph : 86393 57753 [V-2393]

■ S/F, 3 Years old, 1500 Sft, 2 BHK Flat Fully Furnished, Near Bakkannapalem Bus Stop, Madhurawada. Cont : 99859 97544 [V-5229]

■ 2,3 BHK Deluxe Flats for Sale, Putty Lift, Carparking, Generator PM Palem, 2nd bus Stop, VSP. Ph : 95025 99998 [V-5227]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ Flat For Sale : Ready to Occupy, 1460 Sft Individual Block, Free Car Parking, 60 ft GNT Master Plan Road. Opp : Shivajinagar, Sanivada. Cont : 99493 04786, 94402 21200 [V-780458]

■ 425 Sq.yds Opp. Ramakrishna School, Near NSTL & 1160 Sft. Flat @ Santhi Nagar, NAD is for sale. Intrested May Contact : 89199 95990 [V- 791206]

■ 3 BHK Flats 1250 Sft North & South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-554]

■ 3 BHK, 1940 Sft, new Semi Furnished Flat, Alexa Controlled Lights, A/Cs, Geysers, Modern Cupboards behind Vaishnavi Function hall, Sriharipuram. Ph : 94960 62244, 94913 99698 [V- 5219]

■ 900 Sft East, West facing lift, Car parking Masjid Road Back side of SBI ATM, Kailasapuram. Ph : 91215 38353 [V- 5192]

■ 2BHK 1000Sft., 3BHK 2000 Sft. all amenities. Under Constructions at Anits Engg. College., Tagarapuvalasa. 7306657599, 6305223737 [G-4980]

■ Flat For Sale- 3 BHK high end Duplex Penthouse flat fully furnished, sea facing in 3 Levels, Total Area-3000 Sqft. near Vuda Park Beach Road. Ph No-9542352229 / 9437189609. [WB-28568]

■ 3BHK Flat For Sale in KSB Pearl, VIMAN NAGAR, Opp: Airport. 150 mtr from highway. it is on 100 road, 1375 sq.ft as per Vasthu. Contact: 8225002922 / 9182625353 [WB-26642]

■ Bumper "Festival Offer" 2022, Ready to Occupy Flats Land Owner Occupation Certificate 1315 SFT 2/ 3 BHK Rs. 200/- discount on SFT for the first 5 booking customers. Marikavalasa, Madhurawada Landmark: Pollocks International School, Toyota Showroom. Cont: 9966121196, 9381203466. [WB-29340]

■ Simhapuri VUDA, 2.5BHK, 950 Sq.Ft, Lift, 80 sq.ft C.Pkg, E Face 1st floor & W Face 2nd floor Flats, Nr. BRTS RD. UDS 55 sq.yrds. ph: 99667 84791 [G-5251]

FOR SALE

■ ORGANIC Store For Sale Madhurawada, PM Palem. Stock, Furniture, All Billing Software & Printers Website Also. Cont : 99083 28321 [V- 791224]

■ లీజుకు ఇవ్వబడును. 30 ఆవులు, 150 గొర్రెలు మరియు 3000 నాటు కోళ్లు, 4 బోర్లు, 40 ఎకరాలలో షెడ్లు, నివాసానికి ఇల్లు కలదు. ఫోన్ : 63006 87546 [V-1227870]

HOUSE FOR SALE

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 98480 39898, 63029 64854 [V- 780413]

■ పెందుర్తి దగ్గర జుత్తాడ మరియు అక్కిరెడ్డిపాలెంలో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మకమునకు కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 89784 54855, 88856 57995 [V- 5225]

■ 3-Floor House For Sale in HB Colony, Krishna College Rd, 250 sq yards. Contact: 7330687987 [WB-28358]

LAND FOR SALE

■ 35 Cents Land @ Thagarapuvalasa Korada Main Road Facing 8 km From Thagarapuvalasa, 4.5 km From NH5 @ Raghu Eng.. College. Ph : 94929 31964 [V- 3184]

■ విశాఖపట్నం జిల్లా బోయపాలెం నేషనల్ హైవే నుండి మంగమరి పేట బీచ్ రోడ్డుకు వెళ్ళే దారిలో 350 మరియు 231 గజాల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 73013 58888 [OA-543]

PLOT FOR SALE

■ 4500/- లకే N/F, E/F, S/F, W/F. 200, 150 Sqyds, అనకాపల్లి జిల్లా 10 కి.మీ. దూరంలో కొండ, ల్యాండ్ కన్వర్షన్ & కొంపాండ్, గేటెడ్ కమ్యూనిటీతో అమ్మబడును. ఫోన్ : 99668 06809, 85009 27483 [V- 791223]

■ Rusikonda - Bheemili Beach Rd.. GVMC Limits Nr. IT Sez, Ramanaidu Studio INS kalinga Beach 200, 300, 1200, 1800 & 400 Sqy's Sale. Ph : 88229 09999 [V-2217]

■ కొత్తవలసకు దగ్గర్లో రాబోయే రాయపూర్ హైవేకు దగ్గర్లో ల్యాండ్ కన్వర్షన్ 30FT రోడ్స్తో చ॥గ॥ 5200/- లకే ప్లాట్స్ కలవు. ఫోన్ : 81215 32500 [V- 2270]

■ VMRDA Approved LP లతో దారతోట, భీమిలి, ఆనందపురం, నవరవల్లి, భోగాపురం మరియు అచ్యుతాపురంలో ప్లాట్లు కలవు. బ్యాంకు లోను. ఫోన్ : 95531 77755 [V-1421]

■ కొత్తవలస - దేవరాపల్లి రోడ్డు దగ్గర్లో DTCP అప్రూవల్తో అన్ని సదుపాయాలతో చ॥గ॥ 3800/-లకే ప్లాట్స్ కలవు. ఫోన్ : 95738 02010, 99596 53726 [V- 2271]

■ కొత్తవలస - విజయనగరం హైవేకి దగ్గర్లో అతిపెద్ద ఉడా అప్రూవ్డ్ లే అవుట్ " కోహినూర్ హిల్స్ "లో 90, 167, 180, 200, 267, 311 గ॥ ఆల్ ఫేసింగ్ ప్లాట్లు అతి తక్కువ ధరలో కలవు. ఫోన్ : 96523 30845 [V- 2390]

■ GVMC పరిధిలో 6 లక్షలకే 133 గజాల స్థలం, స్టీల్ప్లాంట్కి 7 కి.మీ.లో, 150, 200 గజాల 25 బీట్లు కలవు. ఫోన్ : 62810 62644 [V- 5222]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లే అవుట్లో 40ft BT రోడ్డు, డ్రైనేజి, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్తో చ॥గ॥ రూ.5800/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1693]

■ విజయనగరం అయినాడ జం॥ 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2369]

■ 438 Sq.Yards for sale Northeast facing Plot no.88, Phase 1. S.no.24/16. Sidhardhanagar Layout. Pothi Namallayyapalem, Vizag - 41 DT. CP. Ph: 9740157179. [H-784653]

SITE FOR SALE

■ కె.కోటపాడుకి 3 కి.మీ దూరంలో మరియు దేవరాపల్లికి 2 కి.మీ దూరంలో 100 గజాల స్థలం with land converson తో అతి తక్కువ ధరలకే కలదు. ఫోన్ : 89196 47956, 63046 50830 [V- 791816]

■ తాడిపూడి ఆంధ్ర రిజర్వాయర్నకు చేరువగ ఆంధ్రా ఊటి అరకునకు కేవలం 45 ని॥ల ప్రయాణం 360 అడుగుల రాయ్పూర్ గ్రీన్ఫీల్డ్ NHనకు దగ్గరగా రిసార్ట్ ఫామ్ల్యాండ్ చ॥గ॥ రూ.2500/-లు అమ్మకంనకు కలవు. సంప్ర: 9391912339, 7382491672 [S-1176649]

TO-LET

■ విశాఖ రెంటల్ ఏజెన్సీ రెసిడెన్షియల్, కమర్షియల్, ఆఫీస్, షాప్స్, బ్యాచిలర్స్, గోడౌన్స్, గెస్ట్హౌస్, అద్దెకు కావాలన్నా, ఇవ్వాలన్నా Plots / Flats అమ్మాలన్నా, కొనాలన్నా. ఫోన్ : 90302 08392, 80083 35248 [V- 3271]

■ To-Let for office Space in 2nd Floor of 600 Sft Highway Road Facing Gurudwara Junction, Seethammadara, Vizag. Ph: 9676767788. [H-784599]

RENT

■ 3BHK Apartment for Rent, 1400SFT, 4th floor, Gayatri Residence, Pedda Waltair, beside Union Bank 9515019055 [HA-8139]

WANTED COMMERCIAL SPACE

■ A Leading Private Sector Bank Requires Commercial Premises with 800 to 1000 S.Ft, Carpet area for Lease in Visakhapatnam at Following Locations: Balayya Sastry Layout, Collector Office Junction, Health City (Arilova), Beach Road (Kirlampudi layout), Pendurthi, Sampath Vinayak Temple Road. Sankar Matam Road, Urvasi Junction, Endada. Dondaparthy, Madhavdhara. Simhachalam Temple Road (Petrol Bunk Junction), Maddilapalem, Poorna Market. Contact Numbers: Ravisankar - 95156 00450 Shrinivas Bhosale - 89718 10072 . [C-790102]

WATER PROOFING

■ శుభప్రద వాటర్ ప్రూఫింగ్: స్లాబ్, బాత్రూమ్స్, సైడ్ గోడలు, ట్యాంక్స్, టెర్రస్ లీకేజీలు అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీతో 10 సం. గ్యారెంటీతో చేయబడును. ఫోన్: 9949432476. [H-783131]

Services

■ ఆరాధ్య ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ సంస్థలో వృద్ధులను, బెడ్పేషెంట్లును చూసుకొనుటకు, సంపన్నుల ఇళ్ళల్లో పని చేయుటకు 20-40 ఏళ్ళ యువతీ యువకులను పంపించబడును. ✆ : 78160 90234, 87122 43181 [R-4936]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్ప్రైసెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్: 9310515624, 8800496710. [IA-080]

■ Invest Forex Trading with Land Security Good Monthly Returns. 9962111129 [IA-7024]

CATERING SERVICES

■ కనకమహాలక్ష్మి కేటరింగ్: వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 93463 04680, 92471 29764 [V- 5218]

CHANGE OF NAME

■ I, Venkata Ramayya R/o 37-2-58/3 Sankara Peta, Vishakapatnam, Declares that my Daughters name have changed from Moola Venkata Sai Radha Anuhya to Moola Radha Anuhya for all purposes [HA-2688]

www.sakshi.com



GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 920]

INDUSTRY FOR SALE

■ Electrical Steel Melting furnace with all equipments in good running condition for sale including shed and lifting hoist. Cont : 98491 17086 [V-9651]

HOMOEOPATHY

■ RAJA HOMOEO CLINIC we are Open Again all the Services of Clinic Has Been Continuing by Dr. Raja Narmada Manasa MD (Hom), MA (PSY), Daughter Of Dr. Raja Suresh Garu (Late). Timings : 9.30 am to 10.30 am Dwarakanagar, 11 am to 1 pm & 5.30 pm to 8 pm. Dandubazar. Vizag. Ph : 98484 66760, 90368 77177, 0891-2569807 [V-1439]

OLD AGE HOME

■ Dr. రాధిక గోపాలపట్నంలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో భోజనం, 24 గం॥ డాక్టర్స్, నర్సులు, ఆయా సదుపాయం. ఫోన్ : 93921 74471 / 72 [V-9651]

■ శాంతి హెల్త్ కేర్, వృద్ధులకు మీ ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తాము, పనిచేయుటకు మనుషులు పంపిస్తాము. సంప్రదించవల్సిన ఫోన్ : 97055 90011 [V- 778048]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్: 98482 99968, 98487 99968 [V-11215]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1424]

■ శ్రీ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్తో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-1441]

T.V. REPAIR

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5224]

Wanted

■ Wanted Teachers For VI - X (Eng, Maths, Phy, Biology, Social) Salry : Halfday 8k-10k, Fullday : 12k - 15k. LITTLE GARDEN SCHOOL, Townkotha Road. Ph : 98486 97336 [V-5204]

■ Need Man Power : WE Need Helpers & 10th, Inter, Degree, B.Tech, For Reputed, Companies & In All Sectors with Best Salaries, VSP & All Over AP. Cont : 79892 32719 [V-791826]

■ Wanted Teachers For LKG - 2std, with English Fluency. Salary : 10k - 12k. LITTLE GARDEN SCHOOL, Townkotha Road. Ph : 98486 97336 [V-5204]

■ Urgently required for Ad Agency company. Marketing Executives (M/F) Ad's Designers (for magazine) sal : 15K - 25K. MVP Colony. Ph : 89191 45041 [V-791229]

■ డాక్టర్స్చే నడుపబడుతున్న Eminence Home Health Care విజయవాడ. వృద్ధులను,బెడ్ పేషంట్లను వారి ఇంటి వద్దనే ఉంటూ వారి అన్ని పనులను చూసుకొనుటకు ఆయాలు, కేర్టేకర్స్, నర్సులు M/F VJA కి కావలెను. జీతం:15K-25K✆ 91608 35559,78158 35561 [B-425]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్లెట్ కొరకు. 83099 74722 [G-1173142]

■ సివిల్ ఇంజినీర్స్ M/F, కంప్యూటర్ ఆపరేటర్స్ (F) ఆఫీస్ ఇంచార్జ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (F), డ్రైవర్స్ కావలెను. ఫుడ్ & వసతి కల్పించబడును. మంచి జీతం. ఫోన్ : 86390 20272 [V-791773]

■ Wanted Teacher : Higher Classes : Biology Lower Classes : All Subjects Springdalls Public School, Gajuwaka. Ph : 98481 99867 [V-791233]

■ Wanted : Cooks (Indian, Chinese, Tandoori), Waiters, Captains, Managers Required for Reputed Restaurant. Cont : 80085 66668, 99499 36065 [V-791825]

■ అనకాపల్లిలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో వర్క్ చేయుటకు Collection Executives కావలెను. జీతం : 10,000/- + Incentives. ఫోన్ : 79898 32390, 99635 15199, 70324 21631 [V-791053]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (M) రూమ్బాయ్ (M) / హౌస్ కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V-1166]

■ వైజాగ్లో పనిచేయుటకు Female వార్డెన్, ఆయా మరియు Sales Persons (Part / Full Time) (M/F) కావలెను. ఫోన్ : 63041 68906 [V-9648]

■ వృద్ధులను, బెడ్ పేషంట్లును చూసుకొనుటకు కేర్ టేకర్స్ / Care - Takers (ఆడవారు కావలెను. Salary : 11,000/-, Visakhapatnam. Ph : 90193 85650 [V-528]

■ Wanted English Teachers Marvel School BC Road New Gajuwaka Experienced Teachers To Teach English For The Classes, 9th & 10th. Ph : 96665 55599 [V-791232]

■ Wanted Sales Executives (M) Salary 10k - 15k, + Incentvie, 3D Designer (M/F), Salary : 15k - 20k, Working from Madhurawada. Ph : 94925 78789, 99495 68799 [V-9649]

■ KC OVER SEAS Education. Wanted Sr.Admission counselor (1-2 years) Markeing Executive (1-2 yrs), Counselor, (0-1yrs) Experienced Mail : vizag @kcoverseas. Cont : 92949 49898 [V-9650]

■ వైజాగ్లో అన్ని పనులు చేయడానికి భార్యభర్తలు (హౌస్ కీపింగ్ మరియు కేర్ టేకర్) జీతం + వసతి + వారానికి బేట + సంవత్సరానికి బోనస్. ఫోన్ : 93921 07203 [V-3224]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్లో సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది (M/F) & టెలికాలర్స్ (F) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 99491 29054 [V-1697]

■ విశాఖపట్నం సిటీలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8 గం॥, జీతం : 13,000/- PF, ESI కలదు. ఫోన్ : 99633 72650, 72078 98535 [V-9642]

■ Ex. Servicemen వైజాగ్ సిటీలో పనిచేయుటకు అర్జెంటుగా కావలెను. మంచి జీతం కలదు. ఫోన్ : 89856 44785, 86860 31666 [V-9641]

■ ప్రముఖ హెల్త్ కంపెనీలో జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. నో సేల్స్, నో టార్గెట్స్, ప్రతి నెల 15వేలు నుంచి 30వేలు వరకు సంపాదించవచ్చు. పూర్తి వివరాలకు కాల్ : 89782 49141 [V- 749999]

■ Wanted Teachers for High School to All Subjects. Contact: Gullepalli Village, Sabbavaram Mandal, (AKP). ✆ 96762 03163. [B-762751]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డిగ్రీ/ B.Tech / MBA చదివిన 25సం॥ లోపు ఫిమేల్స్ కావలెను. జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్ : 93855 55588, 81795 28993 [V-791768]

■ మధురవాడలో ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో పనిచేయుటకు క్లయింట్ రిలేషన్ మేనేజర్ కావలెను. రిటైర్డ్ పోలీస్ లేదా రిటైర్డ్ నేవీ వారికి ప్రాధాన్యత. ✆ : 88857 68111, 88857 67111 [R-201]

■ హేమశ్రీ ఫుడ్ కోర్టులో పనిచేయుటకు మీల్స్ మాస్టర్, చైనీస్ మాస్టర్, సప్లయర్స్ హెల్పర్స్ మరియు క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. భీమిలి. ఫోన్ : 63098 29825 [V- 1164]

■ Without investment earn upto Rs.2000/- per Day / Annum 6 Lakhs. 100% white collar profession S/M. Part / Full Time. Ph : 94932 44471, 93969 72239 [V-1694]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th to డిగ్రీ వరకు చదివిన యువకులు కావలెను. వయస్సు : 25సం॥లోపు, జీతం : 20K to 30K. ఫోన్ : 95155 93923, 81795 28993 [V- 791767]

■ సూపర్వైజర్లు, సెక్యూరిటీ గార్డులు, పెట్రోల్ బంకు బాయ్స్, హౌస్ కీపింగ్ వర్కర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్టు కావలెను. RSR కన్సల్టెన్సీఫోన్ : 77029 59468 [V-295]

■ స్వయం ఉపాధి శిక్షణ తక్కువ పెట్టుబడితో ఇంటివద్దనే ఉంటూ దీపారాధన ఒత్తులు, మరియు ప్యాకింగ్ చేస్తూ నెలకు 12 వేలు నుంచి 25 వేలు ఉచిత ట్రైనింగ్ మరియు Cotton Wicks Mechines మరియు Raw Material అమ్మబడును. ఫోన్: 90304 27839, 90324 21867 [V- 791763]

■ Wanted Female Teachers for Classes Social & Science & Telugu : Teacher for Classes. 4th to 7th std. old post office. Ph: 79932 65416. [V- 791815]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్లో పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫిమేల్స్ టెలికాలర్స్ / కంప్యూటర్ ఆపరేటర్స్గా పనిచేయుటకు కావలెను. వయస్సు : 28సం॥లోపు, జీతం : 15వేలు. ఫోన్ : 99661 82900, 81795 28993 [V- 791762]

■ ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సూపర్వైజర్స్, క్లీనింగ్, వంట పని వారు కావలెను. RSR కన్సల్టెన్సీ 3rd ఫ్లోర్, విమల్ షోరూమ్ పైన జగదాంబ సెంటర్, వైజాగ్. వాట్సాప్ : 77029 59468 [V-286]

■ విజయవాడలో ప్రముఖ A/c & కూలర్స్ రెంటల్ కంపెనీకి హెల్పర్స్, డోస్ట్ డ్రైవర్లు, A/c టెక్నీషియన్స్ (28 సం॥లోపు) కావలెను. 18,000/- + రూమ్ + భోజనం + ఫ్రీ ట్రైనింగ్. ✆ 90300 44622. [B-1142254]

■ సీతమ్మధారలో గల మెడికల్ షాప్లో పనిచేయుటకు 3సం॥లు మెడికల్ రిటైల్లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్ : 98665 39693 [V-11251]

■ విరూపాక్ష హస్తకళలు షాపులో పనిచేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన, హోటల్ దసపల్లా కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం ✆ 94409 90985 [B-370]

■ ** ₹ 2000/- GST లైసెన్స్తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజు ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్ ✆ : 73823 72672 ** [R-767]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్వైఫ్స్, రిటైర్డ్, VRS, టీచర్స్ ఫుల్ / పార్ట్ టైం. (ఆడవారు మాత్రమే) సంప్రదించండి : పి.శ్రీదేవి. ఫోన్ : 94825 75803 [V- 1149]

■ పనిచేయడానికి దక్షిణ భారత షావర్మ, తందూరి కుక్లు మరియు సహాయకులు కావలెను. చండీగఢ్. ఫోన్: 8465855246. [H-783194]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్ను చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:15K విజయవాడ.Ph:9640648899,9640528899 [H-783633]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 13 -18 వేలు, సంప్ర: Ph: 9631767312 [HA-454]

■ అంజన్న హోమ్కేర్లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp.స్త్రీ/పు/నర్సులు కావలెను.జీతం: 18000 /- నుండి 20000/-వరకు ఇవ్వబడును. కూకట్పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661. [HA-443]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931 / 9246585901. [HA-8363]

■ FMCG డీలర్స్ (25k) mktg M/F, DSA (10k) ప్రపంచ ఆరోగ్యమైన సిరిధాన్యాలు/ హెర్బల్, టీ "రెడీ 2 ఈట్ & కుక్ ప్రొడక్ట్స్ను AP/TS అన్ని జిల్లాలలో సేల్స్ కోసం కావలె. Send వాట్సాప్: 94949 49937 / 24. [HA-074]

■ Courier & Cargo Company required Staff including Drivers with Courier Exp. @Vizag Regional Office. Contact :7799171701 [HA-87680]

■ ద్వారకా నగర్లో సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేయుటకు ఆడ పని మనిషి కావలెను. వయసు: 25 సం॥లకు పైన ఉండవలెను. జీతం: 7500/- పని చేసిన అనుభవం ఉన్న వారు. ఫోన్: 99480 59333. [HA-367]

■ ఓం సాయి అగ్రో ఎంటర్ప్రైజెస్ నందు ఇంటి నుండే వర్క్చేయుటకు యువతి, యువకులు (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. జీతం: 13-16 వేలు, Age: 18-35, సంప్ర: 7416512934. [C-1173576]

■ ప్రముఖ కేబుల్ సంస్థ వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను.(Male) చదువు అవసరం లేదు, వ:8-40సం॥, జీ:10-15వేలు, భోజన వసతి+PF+ESI.✆ 8341024265, 9989895922 [G-782060]


■ VIZAG లో INTERNET CABLE హెల్పర్స్ & Technicians కావలెను. Salary : 12,000 - 15000. సంప్రదించండి : 95500 01328. [NA-4896]

■ Wanted Service Engineers/ Technicians EEE, Electrical,Electronic,ITI, Diplomo, B.Tech minimum 2Years Experience Cont: 9840044277,9841112981 [P-1172871]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.





✦ అద్దెకు
✦ అమ్మకం
✦ రియల్ ఎస్టేట్
✦ ఫర్నిచర్స్
✦ ఆటోమొబైల్స్
✦ కంప్యూటర్స్
✦ సర్వీసెస్
✦ కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.325/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

పశు వ్యాధులపై అప్రమత్తం



పశువ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డీఏహెచ్వో డాక్టర్ వెంకస్వామి

జి.మాడుగుల: పశు వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువుల్లో ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించినా తక్షణమే సిబ్బందిని సంప్రదించాలని పశుసంవర్థక శాఖ డీఏహెచ్వో డాక్టర్ వెంకటస్వామి, సహాయ సంచాలకుడు డాక్టర్ రాజ రవికుమార్ చెప్పారు. మండలంలో బందవీధి పశువైద్య కేంద్రం పరిధిలో గడుతూరు పంచాయతీ కేంద్రంలో శనివారం పశు విజ్ఞానబడిలో భాగంగా పశువుల్లో అంటువ్యాధులు, లంపీ స్కిన్ వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన పశువులను రెండు, మూడు వారాలు వేరుగా ఉంచి టీకాలు, డీవార్మింగ్ మందు వేసిన తరువాత మందలో కలపాలని వారు సూచించారు. జాగ్రత్తలు తీసుకుంటే పశువుల్లో అంటువ్యాధులు దరి చేరవన్నారు. బందవీధి పశువైద్యాధికారి డాక్టర్ కె.కె.ప్రియదర్శిని, గడుతూరు, కె.కోడాపల్లి, వంతాల ఏహెచ్ఎలు దినేష్, సుబ్రహ్మణ్యం, రమణమూర్తి, సిబ్బంది కృష్ణకుమార్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

30 మందికి కంటి పరీక్షలు



బాలికకు కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

అరకులోయ : యండపల్లివలస నిర్మల చిల్డ్రన్ హోమ్లో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బాలికలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ సుమిత్కుమార్, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ సూచనల మేరకు రెండవ రోజు వైద్య పరీక్షలు కొనసాగాయి. ఇందులో భాగంగా శనివారం 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్టు రెడ్క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కె.వి.ఆర్.కె.రాజు చెప్పారు. మారుమూల ప్రాంతాల్లోని చైల్డ్హోమ్లను గుర్తించి ఉచిత కంటి పరీక్షలను రెడ్క్రాస్ ద్వారా నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయడంపై ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ అభినందించినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో రెడ్క్రాస్ సేవలు మరింత విస్తరించాలని పీవో సూచించినట్టు చెప్పారు. బాలికలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ మేరకు రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్రెడ్డికి, కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు శైలజ, అరుణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, చిల్డ్రన్ హోమ్ ఇన్చార్జి అప్పలస్వామి, ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు సాయికుమార్, సత్యనారాయణ, జిల్లా కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న అతిసార బాధితులు

పరిస్థితి విషమించిన ఒకరి మృతి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నేతలు, అధికారులు

చింతపల్లి రూరల్: మండలంలోని కొమ్మంగి పంచాయతీ గెంజిగెడ్డలో అతిసార బారిన పడి అస్వస్థకు గురైన గిరిజనులు కోలుకుంటున్నారు. పరిస్థితి విషమించిన గెమ్మెలి ప్రసాద్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామంలో శనివారం అధికారుల బృందం పర్యటించి వ్యాధి ప్రబలడానికి గల కారణాలను తెలుసుకున్నారు. మొత్తం ఏడుగురు గిరిజనులు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. వీరిని లంబసింగి పీహెచ్సీకి తరలించగా వైద్యాధికారి మారెమ్మ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. నిల్వమాంసం తినడం వల్లే డయేరియా ప్రబలినట్టు స్థానికులు చెబుతున్నారు. జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీడీవో లాలం సీతయ్య, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కొమ్మంగి సర్పంచ్ పాంగి లక్ష్మి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు పలు ఆరోగ్య సూచనలు అందించారు.

సారా బట్టీలపై దాడులు



ఫజుల్లాబాద్లో పులుపును ధ్వంసం చేస్తున్న పోలీసులు

దేవీపట్నం: మండలంలోని పలు గ్రామాల్లో సారా బట్టీలపై పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఫజుల్లాబాద్, నేలకోట గ్రామాల్లో సారా తయారీ ప్రదేశాల్లో దాడులు చేపట్టి 1400లీటర్ల పులుపును ధ్వంసం చేశారు. 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని, ఒకరిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ నాగార్జున తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

కేకేలైన్లో రైళ్ల గమ్యం కుదింపు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : భద్రతాకారణాల దష్ట్యా కేకే లైన్లో నడిచే రైళ్లను రెగ్యులేట్ (గమ్యం కుదింపు) చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె. త్రిపాఠి తెలిపారు.

- విశాఖలో సోమవారం నుంచి 18వ తేదీ వరకు బయల్దేరే విశాఖపట్నం - కిరండూల్(18514) ఎక్స్ప్రెస్ దంతేవాడ వరకు మాత్రమే నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు కిరండూల్ -విశాఖపట్నం (18513)ఎక్స్ప్రెస్ కిరండూల్ నుంచి కాకుండా దంతేవాడ నుంచి బయల్దేరి విశాఖపట్నం చేరుకుంటుంది. ఆయా తేదీలలో దంతేవాడ - కిరండూల్ మధ్య ఈ రైలు రాకపోకలు సాగించదు.
- ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు విశాఖలో బయల్దేరే విశాఖపట్నం-కిరండూల్(08551) పాసింజర్ స్పెషల్ రైలు దంతేవాడ వరకు మాత్రమే నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో (08552) ఈనెల 13 నుంచి 20వ తేదీ వరకు కిరండూల్ నుంచి కాకుండా దంతేవాడ మీదుగా విశాఖపట్నం చేరుకుంటుంది. ఆయా తేదీల్లో ఈ రైలు దంతేవాడ-కిరండూల్ మధ్య రాకపోకలు సాగించదు. ప్రయాణికులు ఈ మార్పును గమనించి సహకరించాలని రైల్వే అధికారులు కోరారు.

విశాఖ డెయిరీ షాప్లో చోరీ

కె.కోటపాడు: స్థానిక మెయిన్ రోడ్డులోని విశాఖ డెయిరీ షాపులో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. అందులో రూ.36 వేలు చోరీకి గురైంది. ఈ విషయమై షాపు యజమానులు కె.రమేష్, మహేష్నాయుడు శనివారం ఎస్ఐ ధనుంజయ్కు ఫిర్యాదు చేశారు. ఆయన తన సిబ్బందితో అక్కడకు వెళ్లి షాపును పరిశీలించడంతోపాటు సమీప ప్రాంతంలో విచారించారు. అనకాపల్లి క్రైమ్ అడిషినల్ ఎస్పీ బి.లక్ష్మీనారాయణ, సీసీఎస్ సీఐ బి.రాజు, చోడవరం రూరల్ సీఐ తాతారావు షాపును పరిశీలించారు. ఇక్కడ చోరీలో ముగ్గురు వ్యక్తుల పాత్ర ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. వారిని పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి చేయూత



సరుకులు, నగదు అందజేస్తున్న వార్డెన్ తిరుపతిబాబు

చింతపల్లి: మండలంలోని పశువులబంధకు చెందిన కిల్లో రాంబాబు కుటుంబానికి స్థానిక డిగ్రీ కళాశాల బాయ్స్ వార్డెన్ తిరుపతి బాబు నిత్యావసర సరుకులు, నగదు సాయం చేశారు. గ్యాస్ గోదాములో పనిచేస్తున్న కిల్లో రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సరకులు పంపిణీ చేసిన వారిలో ఉపాధ్యాయులు లక్ష్మణరావు, కృష్ణ, నారాయణరావు తదితరులున్నారు.

సరసుపాడులో పశువైద్య శిబిరం



మేకలకు చికిత్స చేస్తున్న సిబ్బంది

హుకుంపేట: దుర్గం పంచాయతీ సరసుపాడు గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ కామినేని వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మేకలు, ఆవులకు వ్యాక్సిన్ వేశారు. పశువ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. గ్రామంలో పశువులకు వ్యాధుల బారిన పడితే తమకు సమాచారం అందిస్తే, వైద్య సేవలందిస్తామన్నారు. సిబ్బంది శేఖర్, దొన్ను, సునిల్, సోమ, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు



హోమంలో పాల్గొన్న భక్తులు

జి.మాడుగుల: స్థానిక శ్రీ దామరాజు వెంకటరామ యోగేంద్రులు(శ్రీ పాకలపాటి గురుదేవులు) ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వశాంతి హోమం జరిగింది. కార్యక్రమంలో భక్తులతో పాటు పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రి, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, పాకలపాటి గురుదేవుల భక్తుల సంఘం అధ్యక్షుడు మత్స్యరాస మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డులో నిలిచిన ట్యాంకర్



కోమాలమ్మ పనుకు మలుపు వద్ద నిలిచిపోయిన ఆయిల్ ట్యాంకర్

పాడేరు రూరల్ : పాడేరు–చోడవరం ప్రధాన రహదారిలో కోమాలమ్మ పనుకు మలుపు వద్ద శనివారం సాయంత్రం ఓ ఆయిల్ ట్యాంకర్ సాంకేతిక సమస్య తలెత్తి అడ్డంగా నిలిచిపోయింది. విశాఖపట్నం నుంచి పాడేరుకు వస్తున్న ఆయిల్ ట్యాంకర్ సరాసరి మలుపు వద్ద రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో ఈ మార్గంలో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చిన్నపాటి సందులో నుంచి ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు వీలు పడింది. ఆర్టీసీ బస్సులు, జీపులు, వ్యాన్‌లు, లారీలు రహదారికి రెండు వైపులా నిలిచిపోయాయి. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఎట్టకేలకు ఆయిల్ ట్యాంకర్‌ను అక్కడ నుంచి తప్పించడంతో యధావిధిగా వాహనాల రాకపోకలు సాగాయి.

14న సర్వసభ్య సమావేశం

గూడెంకొత్తవీధి : మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 14న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ బోయిన కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి చర్చించనున్నట్టు పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

రాజవొమ్మంగి: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఈనెల 14న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బాపన్నదొర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

గడప గడపలో అదే ఆదరణ

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



గ్రామస్తులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ కొర్రాయి, జాకరవలస, బొందుగుడ, భల్లుగుడ గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయా గ్రామాల్లో 446 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడప గడపకు గ్రామస్తుల నుంచి విశేష ఆదరణ లభించింది. గ్రామస్తులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. భల్లుగుడ గ్రామానికి చెందిన జానకమ్మ అనే గిరిజన మహిళ తనకు రేషన్ కార్డు రద్దుయినట్టు ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించడంతో ఆయన స్పందించి, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిశీలించి, రేషన్‌కార్డులు అందజేయాలని సూచించారు. జాకరవలసలో సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సమస్య పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీ లలిత, ఎంపీటీసీ సభ్యురాలు విజయ,సర్పంచ్ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ రాజరమేష్, సొంద్రు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కొములు నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు శాంతి, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు, నాయకులు సింహాచలం, లీలారాణి, గణపతి, చిరంజీవి, నరేష్, దొన్ను, మల్లేష్, ఈవోపీఆర్డీ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేచర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వికాస్ బాలరాజు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని నేచర్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో అరకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల కో–ఆర్డినేటర్లు, ఫీల్డ్ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ వికాస్ బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న నవరత్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లతో కలిసి పనిచేసి, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలన్నారు. సంస్థ చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. పోగ్రాం మేనేజర్ గౌరీ పట్నాయక్, కో–ఆర్డినేటర్లు సుభాష్, బంగారుబాబు, ప్రసాద్, చలం, రవి, రాంచందర్, సిబ్బంది సంతోష్, కృష్ణబాబు, విజయ్, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల ఆందోళన



ఆందోళన చేస్తున్న వీవోఏలు

కొయ్యూరు: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వీవోఏలు శనివారం వెలుగు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం నాయకుడు అప్పలనాయుడు తదితరులు మాట్లాడుతూ కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని కోరారు. దీనిపై ఈ నెల 20న పాడేరులోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్టు తెలిపారు. మల్లేష్, సత్తిబాబు, భవానీ తదితరులు పాల్గొన్నారు

దంత సంరక్షణపై అవగాహన అవసరం



పాఠశాల వద్ద దంత సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వినీత

కూనవరం: దంత సంరక్షణపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని కూనవరం ప్రభుత్వాస్పత్రి దంత వైద్యురాలు ఎన్.వినీత అన్నారు. మండల పరిధిలోని ఏపీఆర్ గురుకులం పాఠశాల (కోతుల గుట్ట)లో శనివారం ఉపాధ్యాయులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు, గుట్కాలు నమలడం, సిగరెట్లు తాగడం వల్ల దంత సమస్యలు తీవ్రవుతున్నాయన్నారు. రోజు దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దీంతో రోగాలు దరి చేరవన్నారు. దంత సమస్యలకు నాటు వైద్యం, సొంత వైద్యం చేసుకోవద్దన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పిస్తే చిన్నతం నుంచే సమస్యలను నివారించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డుపై చుక్కల జింక



మారేడుమిల్లి- చింతూరు ఘాట్‌రోడ్‌పై సంచరిస్తున్న చుక్కల జింక

రాజవొమ్మంగి: మారేడుమిల్లి నుంచి చింతూర్ వెళ్లే ఘాట్ రోడ్డుపై ఇటీవల ఓ చుక్కల జింక దర్శనమిచ్చింది. లక్కవరప్పాడు గ్రామం నుంచి ఇటీవల అటవీ అధికారులు తీసుకెళ్లి అడవుల్లో విడిచిపెట్టిన జింక ఘాట్‌రోడ్డుపై దర్శనమిచ్చిన వన్యప్రాణి ఒకటేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

రాజవొమ్మంగి మండలం లక్కవరప్పాడు గ్రామంలోకి వచ్చిన జింకను ఓ గిరిజన కుటుంబం చేరదీసింది. పెంపుడు జంతువుగా జింకకు ఆహారం అందించి కుక్కలు, ఇతర జంతువుల బారిన పడకుండా ఇంట్లో జాగ్రత్తగా ఉంచారు. వన్యప్రాణి చట్టం ప్రకారం అడవి జంతువుల పెంపకం నేరం కారణంగా అటవీ అధికారులు ఆ జింకను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఈనెల 6వ తేదీన జింకను మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల మారేడుమిల్లి–చింతూరు ఘాట్‌రోడ్డుపై చుక్కల జింక దర్శనమిచ్చింది. దీంతో లక్కవరప్పాడు గ్రామంలో కొద్ది రోజులుగా ఉన్న ఓ గిరిజన కుటుంబం చెంతలో ఉన్న జింకగా స్థానికులు చెబుతున్నారు. జింకను తమకు అప్పగించాలని లేనిపక్షంలో జంతు ప్రదర్శనశాలకు తరలించాలని అటవీ శాఖాధికారులను ఆయా కుటుంబీకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

కాలేజీ సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ధనలక్ష్మి, యశోద, మునిమ్మ తదితరులు డిమాండ్ చేశారు. వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో తాగునీరు, ప్రహరీ, మరుగుదొడ్ల తదితర మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐటీడీఏ అధికారులు స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు నెల్లిపూడిలో వైద్య శిబిరం

గంగవరం : మండలంలోని నెల్లిపూడిలో పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆర్ఎస్ న్యూరో అండ్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు యూనియన్ అధ్యక్షుడు పి.చిన్ని, ఉపాధ్యక్షుడు వి.శేషాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిపూడిలోని సుంకర దుర్గా ప్రసాద్ క్లినిక్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. నెల్లిపూడి పరిసర గ్రామస్తులు, శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.


13న ఆశీల వసూలుకు వేలంపాట

అడ్డతీగల: మండల కేంద్రంలోని వారపు సంతలో ఆశీల వసూళ్లకు 13న వేలంపాట నిర్వహించనున్నట్టు అడ్డతీగల గ్రామ కార్యదర్శి అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 2022 నుంచి 2023 మార్చి 31 తేదీ వరకూ ఆశీలు వసూలుకు హక్కులు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. వారపు సంతలో దుకాణాలతో పాటు రోజువారీ ఆశీలు వసూలు దక్కుతుందన్నారు. బహిరంగ వేలంపాటలో గిరిజన కులాలకు చెందిన వారు పాల్గొవచ్చన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ లింక్‌పై స్పెషల్ డ్రైవ్ నేడు

రాజవొమ్మంగి: ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంపై ఆదివారం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్టు తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి శనివారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని సుమారు 31వేల మంది ఓటర్లు ఉండగా 12వేల ఓటర్లకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ జరిగినట్టు చెప్పారు. ఓటర్లందరూ తప్పనిసరిగా ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయించుకోవాలని కోరారు.

మేఘాలలో తేలిపొమ్మన్నది...



లంబసింగి కొండల్లో మేఘాల సొగసులు

చింతపల్లి: ఆంధ్రా–కశ్మీర్ లంబసింగి అన్ని కాలాలకు ప్రత్యేకమే. శీతాకాలంలో దట్టంగా కురిసే పొగమంచును చూసేందుకు వేలాది మంది పర్యాటకులు వివిధ రాష్ట్రాల నుంచి తరలి వస్తారు. వేసవి కాలంలో చల్లని వాతావరణం కోసం రిసార్ట్స్‌లో బస చేస్తుంటారు. వర్షాలు కురుస్తున్నప్పుడు ఇక్కడి ప్రకృతి అందాలు కనువిందు చేయడం మరో విశేషం. శనివారం మండలంలోని అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురవగా లంబసింగి కొండల్లో మంచు మేఘాలు కనువిందు చేశాయి.

అధ్వాన దారితో అవస్థలు



అధ్వానంగా ఉన్న చట్లవాడ రహదారి

మారేడుమిల్లి: మండలంలోని చట్లవాడ పంచాయతీ పరిధిలోని గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా పాడైంది. బోదులూరు జంక్షన్ నుంచి చట్లవాడ వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర రహదారి రాళ్లు పైకి లేచిపోయి, కోతకు గురైంది, కనీసం కాలినడకన నడవడానికి కూడా వీలు లేకుండా మట్టి కొట్టుకుపోయి బురదమయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామని, ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనచోదకులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రహదారికి మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అనారోగ్యంతో వలంటీర్ మృతి



శ్రీనివాస్‌రావు(ఫైల్)

వీఆర్ పురం: వడ్డిగుడెం సచివాలయ పరిధిలో పనిచేస్తున్న బేతి శ్రీనివాస్‌రావు (32) అనే వలంటీర్ అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. రేఖపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రావు గత రెండేళ్లుగా వడ్డిగూడెం సచివాలయ పరిధిలోని బీసీకాలనీ వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన కొంత కాలం క్రితం లివర్,కిడ్నీ సంబంధిత వ్యాధి బారిన పడ్డాడు. గత గురువారం పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమండ్రి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం శ్రీనివాస్‌రావు మృతి చెందాడు. మృతుడికి భార్య భవాని ,నలుగురు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాసరావు మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఏజెన్సీలో కుండపోత వర్షం



మారేడుమిల్లిలో ఉధృతంగా ప్రవహిస్తున్నపెళ్లేరేవు వాగు

పాడేరు, సాక్షి/అరకులోయ/ రంపచోడవరం: అల్లూరి జిల్లాలోని పాడేరు, అరకులోయ, రంపచోడవరం నియోజకవర్గాల్లో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షానికి గెడ్డలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.

చింతూరులో ట్రాఫిక్ చింత

- అస్తవ్యస్తంగా వాహనాల నిలిపివేత



చింతూరు ప్రధాన సెంటర్లో అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసిన వాహనాలు



ప్రధాన రహదారిపై సంచరిస్తున్న పశువులు

చింతూరు: నాలుగు మండలాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న చింతూరులో ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. ఐటీడీఏ, సబ్ కలెక్టర్, ట్రెజరీ, పోలవరం భూసేకరణ, పునరావాసం, జీసీసీ వంటి ప్రధాన ప్రభుత్వ శాఖలన్నీ ప్రస్తుతం చింతూరులోనే ఉన్నాయి. దీంతో చింతూరు, ఎటపాక, కూనవరం, వీఆర్ పురం మండలాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. దీంతో గతంలో కన్నా చింతూరుకు ట్రాఫిక్ మరింతగా పెరిగింది.

విశాఖపట్నం, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, కృష్ణా జిల్లాల్లోని వివిధ డిపోలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా బస్సుల సంఖ్య గణనీయంగా ఉంది. వీటితో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి రవాణా వాహనాలు కూడా చింతూరు మీదుగా రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో చింతూరు ప్రధాన సెంటర్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రధానంగా వీఆర్ పురం వెళ్లే రహదారిలో ఈ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఈ దారితో పాటు చింతూరు, భద్రాచలం ప్రధాన రహదారి, వీఆర్ పురం వెళ్లే రహదారిలో అస్తవ్యస్తంగా ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలిపివేస్తున్నారు. దీంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు దుకాణాలకు ఎదురుగా వాహనాలు నిలిపి వేస్తుండడంతో తమ అమ్మకాలకు ఇబ్బంది కలుగుతోందంటున్నారు. వారాంతపు సంత రోజున కొందరు ప్రధాన రహదారిపైనే దుకాణాలు ఏర్పాటుతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. యువకులు బైక్‌లపై ఓవర్‌స్పీడ్‌తో వెళ్తుండడంతో స్థానికులు భయపడుతున్నారు. ఓవర్ స్పీడ్ కారణంగా ఇటీవల పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపైనే పశువుల ఆవాసాలు

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో ప్రధాన రహదారులపై పశువులు ఆవాసాలు ఏర్పరుచుకోవడంతో తరుచూ ప్రమాదాలు, ట్రాఫిక్‌కు అంతరాయం తప్పడం లేదు. రాత్రిళ్లు వేగంగా వెళ్లే వాహనాదారులు మలుపుల్లో రోడ్డుపై పడుకున్న పశువులను గమనించకుండా ఢీకొని ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాల్లో పశువులు కూడా మత్యువాత పడ్డాయి. ఇక్కడి నుంచి రంపచోడవరం, చింతూరు వెళ్లే ప్రధాన రహదారి మీదుగా ఎక్కువగా పశువులు రోడ్డుపై తిష్టవేస్తున్నాయి. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయి, రాకపోకలు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పశువుల యజమానులు వాటి ఆలనపాలనా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వాహనదారులకు శాపంగా మారుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనాదారులు కోరుతున్నారు.

500 మందికి వైద్య పరీక్షలు



శిబిరంలో వైద్య సేవలందిస్తున్న వైద్యాధికారులు

ముంచంగిపుట్టు: వ్యాధులు ప్రబలకుండా గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సీఐ జి.సత్యనారాయణ అన్నారు. మండలంలో గల అత్యంత మారుమూల లక్ష్మీపురం పంచాయితీ పోలీసుశాఖ ఆధ్వర్యంలో అమృత హృదయ్ ట్రస్ట్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వ్యాధులతో బాధపడుతున్న 500 మంది గిరిజనులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కలిపించారు. వేడి నీటిని తాగాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. రోగులకు భోజనాలు సైతం అందించారు. ఈ సందర్భంగా జి.మాడుగుల సీఐ జి.సత్యనారాయణ మాట్లాడుతూ వర్షకాలంలో వ్యాధులు ప్రబలకుండా గిరిజనులు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. వ్యాధులకు గురైతే ఆస్పత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. పీహెచ్‌సీ వైద్యుడు చంద్రశేఖర్, అమృతహృదయ్ ట్రస్టు ప్రతినిధులు డాక్టర్ యు.చలిపతి, కె.ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో పనులకు శంకుస్థాపన



కోవెలపాలెం పాఠశాలలో వంటగది పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ శంకరబాబు,ఎంపీటీసీ లోవరాజు తదితరులు

అడ్డతీగల: ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేసిందని, కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని డి.భీమవరం ఎంపీటీసీ సభ్యుడు నడిపల్లి లోవరాజు, సర్పంచ్ చెక్కా శంకరబాబు అన్నారు. మండలంలోని కోవెలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.7.3లక్షల వ్యయంతో వంటషెడ్డు, తాగునీటి పనులకు వారు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు–నేడు ద్వారా ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. దీంతో సర్కారు బడుల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు యర్రంశెట్టి మూలాస్వామి, ముర్ల నూకరత్నం, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి గణనాథులు



వినాయకుని ఊరేగింపులో సందడి చేస్తున్న మహిళలు

- ఘనంగా వినాయక నిమజ్జనం
- ఊరేగింపులో యువత సందడి

సీలేరు: జోరు వానలో గణనాథుని నిమజ్జనం వేడుక ఘనంగా జరిగింది. సీలేరు గ్రామంలోని అల్లూరి వీధి, దుర్గావీధి, మార్కెట్ సెంటర్, 8వ క్రాస్ రోడ్డు, రామాలయం వీధి, కన్నాబి క్యాంపు తదితర తొమ్మిది ప్రాంతాల్లోని మండపాల్లో కొలువు దీరిన వినాయకులను శనివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఊరేగింపులో చిన్నా, పెద్ద, మహిళలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఊరేగింపులో భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కొయ్యూరు: కొయ్యూరు, రాజేంద్రపాలెంలో గణేష్ నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. జోరువానలో కొనసాగిన ఊరేగింపులో పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. అనంతరం కొయ్యూరు గెడ్డలో నిమజ్జనం చేశారు.

అడ్డతీగల: స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో కొలువైన గణనాథుని నిమజ్జనం శనివారం ఘనంగా జరిగింది.లక్ష్మీగణపతి మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో వినాయకుడిని ఊరేగించిన అనంతరం మద్దిగడ్డ జలాశయంలో నిమజ్జనం చేశారు. భారీ లడ్డూను గ్రామస్తులకు పంపిణీ చేశారు.అడ్డతీగల, గంగవరం మండలాల్లోని పలు గ్రామాల్లో కొలువుదీనికి గణేష్ విగ్రహాలను డప్పు,వాయిద్యాల నడుమ బాణాసంచా కాలుస్తూ హోరున వర్షం పడుతున్నా లెక్కచేయక ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు పలువురు భక్తులు ఊరేగింపుగా వచ్చి మద్దిగడ్డ జలాశయంలో నిమజ్జనం చేశారు.



అడ్డతీగలలో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న గ్రామస్తులు



కొయ్యూరులో గణనాథుని ఊరేగింపు